# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 31-05-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-05-31 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-06-01 | 2022-06-02 | 2022-06-03 | 2022-06-04 | 2022-06-05 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 18.0 | 11.0 | 30.0 | 12.0 | 1.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 36.7 | 36.6 | 36.4 | 36.5 | 37.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.0 | 25.8 | 25.6 | 25.9 | 25.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 66 | 67 | 65 | 64 | 68 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 46 | 44 | 45 | 47 | 43 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 4.0 | 4.0 | 4.0 | 5.0 | 5.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 280 | 270 | 280 | 280 | 280 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 7 | 8 | 7 | 4 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 36-37 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 25-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వర్ష సూచన ఉన్నందున రైతులు కళ్లాలపై ఉన్న ధాన్యాన్ని భద్రపరచి లోతు దుక్కులు చేసుకోవాలి

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగ విత్తదలచుకున్న రైతులు విత్తేందుకు తొందర పడకుండా లోతు దుక్కులు దున్నుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరిలో ఆకుముడుత మరియు కాండం తొలుచు పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ. (లేదా) ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • జూన్ లో వర్షాధారంగా వేరుశనగ విత్తదలచుకున్న రైతులు నారాయణి, ధరణి, కె-9, ఐ.సి.జి.వి.-9114 వంటి రకాలను, కొంత నీటి వసతి ఉన్న చోట్ల గ్రీష్మ, కె-6, ధీరజ్, నిత్యహరిత వంటి రకాలను ఎన్నుకొని మాంకోజెబ్ (లేక) టెబుకొనజోల్ 3 గ్రా./కేజి విత్తనానికి చొప్పున విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. • జూన్ లో విత్తే రైతులు తప్పనిసరిగా చదరపు మీటరుకు 33 మొక్కలు పడేలా విత్తుకోవాలి. • రక్షక పంటగా పొలం చుట్టూ 5-6 వరుసలలో జొన్న గాని సజ్జ గని విధిగా వేసుకోవాలి. దీనివలన వైరస్ తెగుళ్ళను వ్యాపింపజేసే కీటకాలను పంట మీదకు రాకుండా అరికట్టవచ్చు. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు పంటలో పీక పురుగు ఆశించి నష్టపరిచేందుకు అనువుగా వుంది. నివారణగా పంట నీటి ఎద్దడికి గురి కాకుండా క్రమబద్ధమైన నీటి తడులు ఇవ్వాలి. మొవ్వ చనిపోయిన మొక్కలనుండి మొవ్వును పీకి తగులబెట్టాలి. లార్వాల నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మీ.లీ. / లీ. నీటికి చొప్పున కలిపి పంటపై నాటిన 4, 6 మరియు 9 వారాలలో మొవ్వంతా బాగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మావిడి | • ప్రస్తుతం మామిడిలో పండు ఈగ ఆశించి నష్టపరిచేందుకు అవకాశం వుంది. నివారణగా ఫిరమోన్ ఎరలను ఎకరాకు 8-10 చొప్పున భూమి నుంచి 3-6 అడుగుల ఎత్తులో అమర్చుకోవాలి. |
| వంకాయలు | • వంగ, బెండ వంటి కూరగాయ పంటలలో కాయ తొలుచు పురుగు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణకు క్లోరిపైరిఫాస్ 2 మి.లీ./ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |